# వలపు తీపి

**-ఎన్. శివనాగేశ్వరరావు**

''వెళ్లొస్తానండి. పెళ్లి చూసుకుని రెండ్రోజు ల్లో వచ్చేస్తాను'' అంది పల్లవి.

''నీ వుండని ఈ రెండురోజులు నాకు రెండు యుగాలే'' అన్నాడు కార్తీక్ దిగులుగా. అతని కళ్లల్లోని విషాదం మోతాదు మించి వుండడం గమనించిన పల్లవి ''ఇదంతా నిజంగా నేను వెళ్తున్నానన్న దిగులేనా?'' అంది.

కార్తీక్ ముఖం కోపంగా పెట్టి ''నా ప్రేమను శంకిస్తున్నావా?'' అన్నాడు.

పల్లవి నవ్వేసి ''క్షమించండి మహాప్రభూ! మీమీద, మీ ప్రేమమీద నాకు చాలా నమ్మకముంది. వెళ్లొస్తాను'' అంది.

బస్ కదిలింది. కార్తీక్ ఆమె చెయ్యి పట్టుకుని నొక్కాడు. ఆమె నవ్వుతూ చేయి ఊపింది. బస్ కనుమరుగు అయ్యేంతవరకూ కార్తీక్ అక్కడే నిలబడ్డాడు.

అతని మనసు చాలా హుషారుగా వుంది. సన్నగా ఈల వేసాడు. బస్టాండ్ నుంచి బయటకు వచ్చి టీ పార్లర్‌కి వెళ్లి స్పెషల్ టీ తాగాడు. క్లాసిక్ సిగరెట్ ప్యాకెట్ తీసుకుని ఒక సిగరెట్ వెలిగించి గుండెలనిండా పొగ పీల్చాడు. అతనికి గాలిలో తేలిపోతున్నట్లు అనిపించింది.

టైమ్ చూసాడు. నాలుగయ్యింది.

నవంబర్ నెల. చలి గాలి ప్రవేశిస్తున్న రోజులు. చిరుగాలి మేను తాకి అదోరకం అనుభూతిని కలిగిస్తున్నది.

కార్తీక్‌కి ప్రణీత జ్ఞాపకానికి వచ్చింది. అతని మనసు పరవశించింది.

ప్రణీత వచ్చే ట్రైన్ ఆరున్నరకు. అప్పటివరకూ ఏం చేయాలో పాలుపోలేదు.

ఇంటికి వెళ్లాలనిపించలేదు. స్కూటర్ మీద పార్కుకి వెళ్లాడు. అందమైన పూల మొక్కల మధ్య కూర్చుని ప్రణీత గురించి ఆలోచించసాగాడు.

కార్తీక్ ఇంతకుముందు విజయవాడ ఇన్‌కంటాక్స్ ఆఫీస్‌లో పని చేసేవాడు.

ప్రణీత కూడా అదే ఆఫీస్‌లో స్టైనోగా వర్క్ చేసేది. పరిచయం ప్రణయానికి దారి తీసింది. అయితే ఇద్దరూ జాలీ టైపే కాబట్టి పెళ్లి చేసుకోవాలన్న ఆలోచన చేయలేదు.

కార్తీక్‌కి వైజాగ్ ట్రాన్స్‌ఫర్ అయింది. ఆ తరువాత పల్లవితో పెళ్లయిపోయింది. పెళ్లికి ప్రణీత కూడా వచ్చి ఖరీదైన గిఫ్ట్ ఇచ్చింది.

కార్తీక్ పల్లవిల పెళ్లయి ఆరునెలలయింది. రోజులు ఆనందమయంగా గడవసాగాయి. పల్లవి మంచి అమ్మాయి. భర్తంటే ప్రేమ. పెద్దలంటే గౌరవం వున్నాయి. అటువంటి మంచి భార్య దొరకడం తన అదృష్టంగానే భావించాడు






**అడల్ట్స్ ఓన్లీ!**

నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!

కార్తీక్.

పల్లవి మితభాషిణి. ఆమె ప్రవర్తన ఎంతో హుందాగా వుండేది. భార్యను చూస్తే కార్తీక్‌కి నిండుగా పారే నది తలపుకొచ్చేది. తెలీకుండానే భార్యతో మన్ననగా ప్రవర్తించేవాడు. బయట అందరితో హుషారుగా వుండే కార్తీక్ పల్లవి దగ్గర మాత్రం అంత జోరు చూపేవాడు కాడు. పల్లవి డబుల్ ఎమ్మే చేసింది. మంచి తెలివైనది. అందుక్కూడా కార్తీక్ భార్యను గౌరవించేవాడు.




ప్రణీత, పల్లవికి పూర్తి వ్యతిరేకి. వాగుడు ఎక్కువ. దూకుడు కూడా ఎక్కువ. గలగలా పారే సెలయేరులా వుండేది. ఆమె దగ్గర కార్తీక్ మరింత రెచ్చిపోయేవాడు. ఇక ఆ ఇద్దరూ కలిసారంటే జోరువానకు సుడిగాలి తోడయినట్టే.

పెళ్లయ్యాక కార్తీక్ ప్రణీతను కలవలేకపోయాడు.

నాలుగు రోజుల క్రితం ఆమె కేజువల్‌గా కార్తీక్‌కి ఫోన్ చేసింది. అప్పటికే పల్లవి పెళ్లి ప్రయాణం ఫిక్స్ అయిపోయింది. కార్తీక్ దొరికిన ఛాన్స్ వదులుకోదలచుకోలేదు.

ప్రణీత ఏ రోజు ఏ ట్రైన్‌కి రావాలో చెప్పాడు. ప్రణీత కూడా సంతోషంగా ఒప్పుకుంది.

కార్తీక్ వాచ్ చూసాడు. ప్రణీత ఆలోచనలతో తెలీకుండానే గంట గడిచిపోయింది. ప్రణీతతో గడపబోయే రాత్రి తలచుకుంటే గుండెలో గుబులు రేగింది. ఇక అక్కడుండలేకపోయాడు.

స్కూటర్ స్టార్ట్ చేసి రైల్వేస్టేషన్ చేరాడు. అక్కడ ప్లాట్‌ఫాంమీద కూర్చుని వచ్చిపోయే ట్రైన్స్‌ని చూడసాగాడు. సింహాద్రి ఎక్స్‌ప్రెస్ వస్తున్న ఎనౌన్స్‌మెంట్ వినిపించింది. అది వింటుంటే ప్రణీత తన కౌగిలిలోవున్న ఫీలింగ్ కలిగింది.

కొద్ది నిముషాల్లో ట్రైన్ వచ్చింది. కార్తీక్ ఒక్కో కంపార్ట్‌మెంట్ చూస్తూ చకచకా నడవసాగాడు.

ప్రణీత కనిపించింది. అతని ముఖం సంతోషంతో వికసించింది. చిరునవ్వుతో దగ్గరకు వెళ్లి వెల్‌కం టు వైజాగ్ అని ప్రణీత చేతిని తన చేతిలోకి తీసుకుని గట్టిగా నొక్కాడు.

''నిన్ను చూసి ఎన్ని రోజులయింది? ప్రయాణంలో ప్రతి నిముషం ఓ యుగంలా గడిచింది'' అంది ప్రణీత. ఆమె కార్తీక్ చేతిని వదిలిపెట్టలేదు.

ఆమె లగేజీ ఏం తీసుకురాలేదు. ఓ హేండ్ బ్యాగ్ మాత్రం తెచ్చుకుంది. ఒకరి చేయి ఒకరు పట్టుకుని స్టేషన్ బయటకొచ్చారు.

కార్తీక్ స్కూటర్ స్టార్ట్ చేసాడు. ఆమె స్కూటర్ వెనకాల సీట్‌లో అతనికి ఆనుకుని కూర్చుంది. ఆమె స్పర్శ అతనికి గొప్ప థ్రిల్ ఇచ్చింది.

అందుకోబోయే ఆనందం తలచుకుంటే మరింత హుషారు వచ్చింది. స్కూటర్ జోరుగా డ్రైవ్ చేయసాగాడు.

ప్రణీత కార్తీక్ నడుంమీద చెయ్యివేసి ''ఏమంటున్నది పార్టనర్?'' అంది పల్లవిని ఉద్దేశించి.

''షీ ఈజ్ వెరీనైస్'' అన్నాడు కార్తీక్ మనస్ఫూర్తిగా.

అతని నడుంమీద ప్రణీత చెయ్యి బిగి సడలింది. అది గమనించిన కార్తీక్‌కి జరిగిన పొరపాటు తెలిసింది.

''నీవు నాకో సాయం చేయాలి'' అన్నాడు.

''ఏమిటో అది?'' అంది నిష్ఠూరంగా ప్రణీత.

''మరేం లేదు. నిన్ను మరచిపోవడానికి మంచి ఉపాయం చెప్పు. ఎంత ప్రయత్నించినా నావల్ల కాలేదు'' అన్నాడు. ఆమెలో మరలా హుషారు వచ్చింది.

అతని నడుం చుట్టూ చెయ్యి మరింత బిగించి ''ఇంటికి పద చెప్తాను'' అంది.

''మనం ఏం మాట్లాడుకోవాలన్నా ఇప్పుడే మాట్లాడుకోవాలి. ఇంటికి వెళ్లాక వ్యవధి వుండదు'' అన్నాడు.

''అబ్బాయిగారు చాలా హుషారుగా వున్నారు'' అంది ప్రణీత.

''మరి! ఆరునెలల విరహంకదా'' అన్నాడు కార్తీక్.

''విరహమెందుకు? మీ ఆవిడ వుందిగా'' అంది కాస్తంత ఉడుకుమోత్తనంతో.

''తను మెత్తని గులాబ్‌జాం లాంటిది. నువ్వు కరకరలాడే సోంపాపిడిలాంటిదానివి. నీ రుచే నాకు ఇష్టం'' అన్నాడు. ఆ మాటలకు ప్రణీత పూర్తిగా సంతృప్తి చెందింది.

కార్తీక్ వుండే కాలనీ వచ్చింది. అతను రాజమార్గాన కాకుండా గతుకుల మార్గం వైపు స్కూటర్ తిప్పాడు. ఆ త్రోవ సరాసరి అతనుండే ఇల్లు చేరుస్తుంది. అటుగా వెళ్తే ఎవరూ వారిని చూసే అవకాశముండదు. అందుకే కార్తీక్ ఆ రూట్ ఎంపిక చేసాడు.

స్కూటర్ ఇంటిముందు పార్క్ చేసి అటూ ఇటూ చూసాడు. ఎవరూ తమను చూసే ఛాన్స్‌లేదని నిర్ధారించుకుని తలుపు తాళం తీసాడు.

లోనికి రాగానే ప్రణీత హేండ్‌బాగ్ ప్రక్కనపెట్టి మంచం మీద వాలిపోయింది. అదే పల్లవి అయితే ప్రయాణం చేసి వచ్చినా స్నానం చేసేవరకూ మంచంమీద కూర్చోదు. అటువంటి సమయంలోసైతం భార్య జ్ఞాపకం రావడం కార్తీక్‌కి ఆశ్చర్యం కలిగించింది.

అతను మంచం అంచున కూర్చుని ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని ముద్దాడుతూ ''ఆరునెలల కబుర్లు చెప్పు'' అన్నాడు.

''ఇంతకుముందు స్కూటర్‌మీద వచ్చేటప్పుడు ఇంటి దగ్గర మాట్లాడుకునే వ్యవధి వుండదన్నావు. అది విని నేనెంతో ఎక్స్‌పెక్ట్ చేసాను. ఇప్పుడు పప్పుసుద్దలా మాట్లాడుతున్నావు?'' అంది ప్రణీత చిలిపిగా.

A జోక్స్

**ఆపరేషన్**

ఓ పల్లెటూరి రైతు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నాడు. కొన్నాళ్ళకి అతని భార్య మళ్లీ గర్భవతయిందని విని ఆశ్చర్యపోయి, ''ఏమే! నేను ఆపరేషన్ చేయించుకున్నాను గదా! నీకు కడుపెట్లా వచ్చిందే!'' అనడిగాడు పెళ్లాన్ని.

''చాల్లే సంబడం! ఆపరేషన్ చేయించుకుంది నువ్వు! నేను కాదుగా!'' అని పెళ్లాం అనడంతో నోరు వెళ్ళబెట్టాడు రైతు.

-చంద్రావంశీ (నంద్యాల)

★★

**ఎడం**

''బిడ్డకి బిడ్డకి మధ్య ఎడం వుంచాలమ్మా'' చెప్పింది డాక్టర్ అరుంధతితో.

''ముగ్గురు పిల్లల్నీ ఎడం ఎడంగానే పడుకోబెడుతున్నా. అయినా నెల తప్పుతున్నా డాక్టర్'' అమాయకంగా చెప్పింది అరుంధతి.

-డి. సత్యమూర్తి (వాడ్రేవుపల్లి)

''ప్రయాణంలో అలసిపోయి వుంటావని జాలిపడుతున్నాను'' అన్నాడు కార్తీక్.

''నేను అలసిపోయేదెప్పుడో నీకు తెలీదా?'' అంది ప్రణీత సన్నగా కన్నుకొడుతూ.

అతను మరిక ఉపేక్షించలేదు. ప్రణీతను బలంగా కౌగలించుకుని ముద్దాడాడు.

కొద్దిక్షణాలు వారిద్దరూ ఈ ప్రపంచాన్ని మరచిపోయారు. రసగంగలో తేలియాడారు. ఆనందపుటంచుల నుంచి మామూలు స్థితికి వచ్చేసరికి చాలా సమయమే పట్టింది.

''అర్జంట్‌గా స్నానం చేయాలి'' అంది ప్రణీత.

''అదిప్పుడు గుర్తుకు వచ్చిందా?'' అన్నాడు కార్తీక్.

''మరి నీకు విశ్రాంతి కావాలికదా?'' అంది ప్రణీత నవ్వుతూ.

''నిన్ను క్షణం విడిచేది లేదు'' అన్నాడు.

''మీ మగవాళ్ల గొప్ప మోసగాళ్లు. ఆరునెలలు కనీసం పోస్ట్‌కార్డు అయినా వ్రాయకుండా గడిపేసావు. ఇప్పుడేమో నన్ను చూడకుండా బ్రతకలేనంతగా ఎక్స్‌ప్రెషనిస్తున్నావు?'' అంది ప్రణీత.

''నాకు నీలో నచ్చేది అదే. కడుపులో ఏం దాచుకోవు'' అన్నాడు కార్తీక్.

''నీ దగ్గర ఎప్పుడేం దాచాను కనుక'' అందామె.

ప్రణీత స్నానం చేసి వచ్చేసరికి అతను టీ తయారుచేసాడు. ఇద్దరూ టీవీ చూస్తూ టీ తాగారు.

''యాలకుల టీ బాగుంది. ఎవరు నేర్పారు? నీ శ్రీమతేనా?'' ఆరా తీసింది ప్రణీత.

కార్తీక్ సమాధానం ఇవ్వబోతుండగా ఫోన్ రింగయింది. ప్రణీత రిసీవర్ తీసింది. కార్తీక్ ఆమెను వారించి ''పల్లవి ఫోన్ చేసే ఛాన్స్ వుంది. నీవు మాట్లాడితే తనకు అనుమానం వస్తుంది'' అని తాను మాట్లాడాడు. అయితే అది పల్లవి దగ్గరనుంచి వచ్చిన ఫోన్‌కాల్‌కాదు.

''కొంచెంసేపు గార్డెన్‌లో కూర్చుందాం'' అంది ప్రణీత.

ఇద్దరూ బయట కూర్చున్నారు. పూల కుండీలోని విరిసిన తెల్ల గులాబీ చూసి ప్రణీత ముచ్చటపడి కోయబోయింది. ''ప్లీజ్'' అని ఆమెను వారించాడు కార్తీక్.

''ఏం! అందమైన గులాబీ నా జడలో చూడాలని లేదా?'' అని అడిగింది ప్రణీత.

''అది నీవు కోస్తే ఇంటికో అమ్మాయి వచ్చిందని పల్లవి గ్రహించగలదు'' అన్నాడు కార్తీక్.

''నీ భార్యంటే నీకంత భయమా?'' అడిగింది ప్రణీత.

''భయంకాదు. నా తప్పు మరొకరు తెలుసుకోవడం నాకిష్టముండదు'' అన్నాడు కార్తీక్.

''చేసేది తప్పనుకున్నప్పుడు ఇప్పుడు నన్ను పిలిపించడం ఎందుకు?'' అంది ప్రణీత మూతి ముడుస్తూ.

''ఇక్కడ చలిగావుంది. లోపలకు పోదాం'' అన్నాడు కార్తీక్ మాట మారుస్తూ.

''చలి సంగతి తరువాత. ముందు నా ఆకలి సంగతి చూడు'' అంది ప్రణీత.

''ఏ ఆకలి?'' అని అమాయకంగా అడిగాడు కార్తీక్.

''యూ నాటీ! అని అతని చేయి గిల్లింది ఆమె.

''ఈ అలవాటు నీకింకా పోలేదా?'' అని అడిగాడు అతను.

ఇద్దరూ లోనికి నడిచారు.

''బయటకెళ్లి బిర్యానీ తెస్తాను'' అన్నాడు కార్తీక్.

''వద్దు. నాకు వంట వచ్చు'' అని ప్రణీత అరగంటలో అన్నం వండి, చారు పెట్టి ఆమ్లెట్స్ వేసింది. ఇద్దరూ భోజనం చేసారు.

ఆ రాత్రి వారిద్దరికీ శివరాత్రే అయింది. తెల్లవారుఝామునే ప్రణీత బయలుదేరిపోయింది. అతనామెను స్టేషన్‌కు తీసుకువెళ్లి ట్రయిన్ ఎక్కించాడు. ట్రైన్ బయలుదేరుతుండగా ''నీవిచ్చిన ఆనందం చాలాకాలంవరకు మరచిపోలేను. థాంక్యూ'' అన్నాడు.

ప్రణీత తృప్తిగా నవ్వింది.

ఇల్లు చేరిన కార్తీక్ ఒక ఆడపిల్ల తమ ఇంటికి వచ్చి ఒక రాత్రి గడిపిన సంగతి భార్యకు తెలీకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలా? అని ఆలోచించాడు.

అతను ఉదయం ప్రణీత తల దువ్వుకున్న దువ్వెన తీసాడు. దానికి పొడవాటి శిరోజాలు చుట్టుకుపోయి వున్నాయి. వాటిని జాగ్రత్తగా బయటకు తీసి ఒక పేపర్‌లో చుట్టాడు. బెడ్‌షీట్ మీద అక్కడక్కడ పూలు కనిపించాయి. వాటినన్నింటినీ జాగ్రత్తగా ఏరాడు.

ప్రణీతను కౌగిలిలో బంధించినప్పుడు ఆమె మట్టెగాజుల్లో ఒకటి చిట్లింది. అప్పుడు దాన్ని డస్ట్‌బిన్‌లో పడేసాడు. ఇప్పుడు దాన్ని బయటకు తీసి జాగ్రత్తగా పరికించాడు. ఇంకాస్త ముక్క మిస్ అయినట్లు తెలిసింది. కార్తీక్ దానికోసం అన్వేషించాడు. అది మంచానికి, పరుపుకి మధ్యనున్న సందులో ఇరుక్కుని వుంది. దాని సంగతి పట్టించుకోకపోతే పల్లవికి ఎవరో అమ్మాయి వచ్చిన సంగతి తెలిసిపోయి వుండేది అనుకున్నాడు కార్తీక్. వాటినన్నింటినీ జాగ్రత్తగా బయట పారేసాడు.

ప్రణీత వాడిన పెర్‌ఫ్యూమ్ వాసన బెడ్‌షీట్‌కు అంటి వుండవచ్చునని ఊహించి దాన్ని శుభ్రంగా ఉతికి ఆరేసాడు. బెడ్ అంతా సరిచేసి ఇల్లంతా శుభ్రంగా చీపురుతో చిమ్మాడు.

మరేం ఫర్లేదు. అంతా సవ్యంగా వుందని నిర్ధారించుకున్నాక స్నానం చేయడానికి బాత్రూమ్‌కి వెళ్లాడు.

ప్రణీత వాడిన పెర్‌ఫ్యూమ్ వాసన బెడ్‌షీట్‌కు అంటి వుండవచ్చునని ఊహించి దాన్ని శుభ్రంగా ఉతికి ఆరేసాడు. బెడ్ అంతా సరిచేసి ఇల్లంతా శుభ్రంగా చీపురుతో చిమ్మాడు. మరేం ఫర్లేదు. అంతా సవ్యంగా వుందని నిర్ధారించుకున్నాక స్నానం చేయడానికి బాత్రూమ్‌కి వెళ్లాడు.

స్నానం చేస్తుండగా కార్తీక్ దృష్టి గోడకు అంటివున్న బొట్టుబిళ్లమీద పడింది. 'అయ్యబాబోయ్! దీన్ని గమనించకపోతే కొంప మునిగేది' అనుకుంటూ దాన్ని సింక్‌లో పడేసి కుళాయి తిప్పాడు..

స్నానం అయ్యాక కాఫీ తాగి సుఖంగా పడుకున్నాడు. మెలకువ వచ్చాక మధ్యాహ్నం అయింది. హోటల్‌కెళ్లి భోజనం చేసి వచ్చాడు.

మర్నాడు పల్లవి వచ్చే సమయానికి కార్తీక్ మరోసారి ఇల్లంతా చెక్ చేసాడు. ఏ

65వ పేజీ చూడండి

## ఐశ్వర్య ఫ్లాప్!



లండన్‌లో బాబీడియోల్‌తో సరసాలు సాగించిన నంగనాచి తుంగబుర్ర ఐశ్వర్యారాయ్‌కి, ఇండియా రావడం తోనే ఆవిడ మనసు జాకీష్రాఫ్ దోచుకున్నాడు. ఐశ్వర్య 'జాకీ' కోసం తీవ్ర ప్రయత్నాలు మొదలెడితే, అతగా డేమో ప్రస్తుతం మనీషా కోయిరాలా మోజులో ఉన్నాడు. మనీషా కూడా 'హంస్‌సే'ని వదిలేసి, జాకీకి దగ్గరవ్వాలనే ప్రయత్నిస్తున్నట్టుంది. ఈమధ్య ఆమెకు అవసరాల్లో జాకీనే గుర్తుకొస్తున్నాడు. వర్షం నీటిలో చిక్కుకుపోయినప్పుడు కూడా, సెల్యులార్‌లో చెన్నైలోని జాకీతో మాట్లాడి కారు ఎరేంజ్ చేయించుకుంది. ఇరువురి భామల మనసుల్లో ఇరుక్కున జాకీ మనీషా వైపే ముగ్ధచూపుతూ ''ఐశ్వర్య అందగత్తెగానీ, ఆమె అందంలో కృత్రిమత్వం ఎక్కువ. అదే మనీషా అందంలో సహజత్వం కనిపిస్తుంటుంది.'' అని కామెంట్ చేసాడు..సో! మాజీ ప్రపంచసుందరి సినిమా ఫ్లాపులేకాదు, మగాడి విషయంలోనూ ఫ్లాపయినట్లే!

-జె.వి.బాబు

## అతివల అందాలకు 'బ్యూటీస్పాట్'

మహిళల నుదుట కుంకుమ బొట్లు, రకరకాల తిలక ధారణలు, ఎన్నెన్నో ఆకారాల బిందీలతోపాటు ఈ బ్యూటీస్పాట్ కూడా వారి ముఖారవిందాలను అందాల అరవిందంగా మారుస్తుంది. చూపరుల దృష్టి ముందు సుందరి ముఖాన్ని సూదంటురాయిలా ఆకర్షించి ఆ తర్వాత ఆమె బ్యూటీస్పాట్పై నిలిచిపోతుంది.

చరిత్రలోకి వెళితే ఈ బ్యూటీస్పాట్లను మొట్టమొదటిసారిగా ధరించిన సొగసుగత్తెలు రోమన్ సామ్రాజ్యంలోని సౌందర్యరాశులని తెలుస్తుంది. గుండ్రంగా, చిన్నగా వున్న ఓ చక్కటి చుక్కను ఆ అందమైన రోమన్ చుక్కలు మురిపెంగా పెట్టుకుని పురుషపుంగవుల మతులు పోగొట్టేవారు. కవి ఓలిద్, మార్టిమల్లు ఈ బ్యూటీస్పాట్లను బహుధా ప్రశంసించారు. అయితే చాలాకాలం ఓ వెలుగు వెలిగి అటు మగువలను, ఇటు పురుషులను సమ్మోహితులను చేసిన ఈ బ్యూటీస్పాట్లు మరుగున పడిపోయాయి.



తిరిగి ఇవి 16వ శతాబ్దం నుంచి వెలుగులోకి వచ్చి వెలుగులు విరజిమ్మసాగాయి. అప్పట్లో నల్లటి వెల్వెట్, టఫేటాతో రూపొందించిన ప్లాస్టర్లు గెడ్డంపైన అతికించేవారు పళ్లనొప్పులు తగ్గడంకొరకు. ఆ ప్లాస్టర్లు అంటించుకోవడంవల్ల తమ సొగసు మరింత పెరిగిందని కొంతకాలానికి స్త్రీలు గ్రహించారు. బంగారు ఛాయతో మెరిసే తమ శరీరంపై నల్లటి ఆ ప్లాస్టరు ప్రముఖంగా కనబడుతూ తన సొగసును ద్విగుణీకృతం చెయ్యడం చూసిన మగువలు మురిసిపోయేవారు. వారి అందమైన ముఖాలపై నల్లటి చుక్కలను దిద్దుకొనసాగారు. ఆ విధంగా తిరిగి బ్యూటీస్పాట్ పునరాగమనం జరిగింది.

మొదట్లో ఈ చిన్న బిందువులు నోటికి దగ్గరగా వుండేవి. రోజురోజుకు వీటిపై వ్యామోహం పెరిగేసరికి ఆ చుక్కలు రకరకాల ఆకర్షణీయమైన సైజులను, ఆకారాలను ధరించసాగాయి. అవి క్రమేపీ స్త్రీల ముఖంమీదకు పాకాయి. సూర్యునివలె, చంద్రునివలె ఒక్కోసారి నక్షత్రాల రూపంలో ఈ బ్యూటీస్పాట్లను మహిళామణులు తమ ఊహలను రంగరించి అలంకరించుకోసాగారు.

ఓ రథాన్ని గుర్రాలు లాగుతున్నట్లుగా సిల్కు వెల్వెట్, టఫేటా, చర్మంపై రూపొందించి వాటిని ముఖాలపై పొందుపరిచేవారు. అవి అలంకరించే ప్రదేశాలు మాత్రం కాలానుగుణంగా మారేవి. అయితే లండన్లో ఈ బ్యూటీస్పాట్ల విషయంలో ఓ తమాషా జరిగేది. వారి వారి పార్టీలను బట్టి ఆ స్పాట్లను అలంకరించుకునేవారు. దీనినిబట్టి ఆయా పార్టీలకు చెందినవారని చూపరులు గ్రహించేవారు.

విగ్ పార్టీవారు ఈ బ్యూటీస్పాట్లను కుడి చెక్కిలిపై ధరిస్తే టోరీ పార్టీవారు ఎడమ చెక్కిలిపై అలంకరించేవారు. చిత్రమేమిటంటే ఫ్యాషన్లకు పుట్టినిల్లు అయిన ప్యారిస్లో మగ మహారాజులు కూడా బ్యూటీస్పాట్లను ధరించడం. ఒక పెద్ద విందుకు ఓ ప్రముఖుడైన పురుషుడు హాజరయ్యాడు. అతను చెక్కిళ్లపై ఒక చెట్టును, దానిపై ప్రేమ పక్షులను, 16 చుక్కలను ధరించి అట్టహాసంగా వచ్చి అందర్నీ అదరగొట్టాడు. నర్తకీమణులు కూడా ఈ బ్యూటీస్పాట్లను అలంకరించుకుని నయనానందకరంగా లాస్యం చేస్తారు. కొందరు అందగత్తెలు తమకు దిష్టి తగులకుండా బ్యూటీస్పాట్లను పెట్టుకుంటామని తెలియజేసారు. ఈ అందాల చుక్కను దిష్టిపోటు అంటారు. అదండీ బ్యూటీస్పాట్ అందమైన కథ.

**-కొడిమెల శ్రీరామమూర్తి**

రకంగానూ పల్లవి ప్రణీత సంగతి తెలుసుకోలేదని నిర్ధారించుకున్నాడు. పల్లవివంటి తెలివైన దాన్ని ఏమార్చగలుగుతున్నందుకు అతను గర్వంగా ఫీలయ్యాడు.

పల్లవి వచ్చింది.

వారం గడిచింది.

ఆమె అతని మీద ఎటువంటి అనుమానం వ్యక్తం చేయలేదు.

కార్తీక్ మనసులో తప్పుచేసిన ఫీలింగ్ పూర్తిగా పోయింది. మధ్యమధ్యలో అతను తను తీసుకున్న జాగ్రత్తలు గుర్తు చేసుకుని తన తెలివితేటలకు మురిసిపోయాడు.

ఒకరోజున ''పల్లవి! నీవు పెళ్లికి వెళ్లిన రెండురోజులు నీమీద విరహంతో ఎంత వేగిపోయానో?'' అన్నాడు కార్తీక్.

''విరహమెందుకు? నేను లేనప్పుడు మన ఇంటికో అమ్మాయి వచ్చిందిగా'' అంది పల్లవి కూల్గా.

''అమ్మాయా? అటువంటిదేంలేదే? నీవు జోక్ చేస్తున్నట్టున్నావు?'' అన్నాడు కార్తీక్. దొంగ దొరికిపోబోయేముందు ఎలా భీతి చెందుతాడో అలా వుంది అతని స్థితి.

''చూడండి! మన పెళ్లయి ఆరునెలలు అయింది. నా గురించి మీకు, మీ గురించి నాకు పూర్తిగా తెలియదు. అందుకే నా పాలసీ చెబుతున్నాను. మీకు నచ్చిన అమ్మాయిని మీరు ధైర్యంగా నేనుండగానే ఇంటికి తెచ్చుకున్నా నేను బాధపడను. కానీ అబద్ధాలు చెప్పి నన్ను మోసగించాలనుకుంటే మాత్రం నాకసహ్యం'' అంది పల్లవి.

ఆ మాట అతని హృదయాన్ని బలంగా తాకింది. తీవ్ర ప్రకంపనలు సృష్టించింది.

కార్తీక్కి విషయం అవగతమయింది. నిజం పల్లవికి తెలిసిపోయింది. తనిప్పుడు అతి తెలివి ప్రదర్శిస్తే అసలుకే ఎసరు వస్తుంది. నిజాయితీగా నిజం ఒప్పుకోవడమే మంచిదని భావించాడు.

''సారీ పల్లవి. నేను తప్పుచేసాను'' అని స్పష్టంగా ఒప్పుకున్నాడు.

పల్లవి కళ్లు మెరిసాయి. ''తప్పు చేయలేదని బుకాయించడం మరొక తప్పువైపు నడిపిస్తుంది. తప్పు చేసానని ఒప్పుకోవడం ఆ తప్పుకు సమాధి అవుతుంది. నిజానికి తప్పు మీ ఒక్కరిదే కాదు. నా వలపు తీపి రుచి చూసాక కూడా మీరు మరొక అమ్మాయివైపు మొగ్గు చూపారంటే నాలోనే ఏదో లోపముంది'' అంది పల్లవి సాలోచనగా.

తన తప్పును కూడా ఆమె తప్పుగా స్వీకరిస్తున్న భార్యవైపు కార్తీక్ ప్రేమగా చూసాడు.

తప్పుచేసి భార్యకు దొరికిపోయినందుకు అతను సిగ్గుపడ్డాడు. మరెప్పుడూ అటువంటి తప్పు చేయకూడదని చిత్తశుద్ధితో అనుకున్నాడు. అయితే తను అన్ని జాగ్రత్తలు తీసుకున్నా ప్రణీత వచ్చిన సంగతి పల్లవికెలా తెలిసిందో అర్థంకాలేదు. ఆ విషయమై చాలా రోజులు ఆలోచించాడు.

చివరికో రోజు ''పల్లవీ! నేను తప్పుచేసాను. అయితే అది నీకు తెలీకూడదని చాలా జాగ్రత్తలు తీసుకున్నాను. అయినా నీకెలా తెలిసిపోయిందో చెప్పవా ప్లీజ్'' అని అడిగాడు.

''నేను వాడే కుంకుం స్టిక్కర్స్లో ఒకటి తగ్గింది. ఆ బొట్టు బిళ్లలు అట్టకు అంటించి వుంటాయి. అందుకే మిస్సయిన బొట్టు బిళ్ల గురించి సులువుగా తెలిసిపోయింది. అది వాడే అవసరం అమ్మాయిలకే. మీరు బయట ఎలా వుంటారో చూచాయిగా విన్నాను. నా అనుమానానికి మీ క్యారెక్టర్ జోడించి ఏం జరిగి ఉంటుందో ఊహించాను'' అంది.

అది విన్న కార్తీక్ నాలుక కరుచుకున్నాడు. ప్రణీత, బాత్రూమ్లో వదిలిన బొట్టు బిళ్లను తీసి పారేసాడుగానీ ఆమె మరో బొట్టుబిళ్ల పెట్టుకుని వుంటుందన్న విషయం నిర్లక్ష్యం చేసినందుకు సిగ్గుపడ్డాడు.

ఆ తరువాత పల్లవి నుదుటిమీద బొట్టుబిళ్లను చూసినప్పుడల్లా అతనికి తాను చేసిన తప్పు గుర్తుకువచ్చేది. పల్లవి వలపు తీపి, బొట్టుబిళ్లలా సదా కార్తీక్ హృదయాన్ని అంటి వుండి అతనిపాలిట రక్షణ కవచమయింది. ★